www.appgv.org

appgv.email@gmail.com




గిరిధర్ వాణి సత్యవర్ష

ప్రచురణకర్త: ముద్రించువారు

శ్రీ బి. గిరిధర్‌సింగ్

గిరిధర్‌వాణి సత్యవర్ష

9-62-77, మైన్ స్ట్రీట్,

ఇస్లాంపేట, విజయవాడ-1

ఫోన్: 0866-3294745

ఈ సంచిక ప్రాప్తిస్థానము

Copy Rights Reserved

వెల : రూ. 25/-

పోస్టేజీ అదనం

శ్రీ బి. గిరిధర్ సింగ్,

గిరిధర్‌వాణి సత్యవర్ష 9-62-77,

ఇస్లాంపేట, విజయవాడ-520 001. :0866-3294745, 6545745

గిరిధర్‌వాణి ఆనంద నందనం, తాడేపల్లి, ఫోన్: 08645-273373

website : www. giridharvani.org

email : info @ giridharvani.org- giridharvani@ yahoo.co.in

## పుస్తక పరిచయం

"భగవంతుడు" వున్నాడు అని నమ్మిన ప్రతి జీవి కూడా భగవంతుడిని ఆనందించి, ఆస్వాదించాలను కుంటుంది. భగవంతుడిని దర్శిస్తూ, భజిస్తూ, ఆయన లీలను గుర్తు చేసుకుంటూ సంతోషిస్తుంది. అయితే ఇంకా ఎక్కువ స్థాయిలో భగవంతుడిని ఎలా ఆస్వాదించాలో సాధారణంగా జీవికి తెలియదు. అసలు భగవంతుడిని ఎలా ఆస్వాదించాలో, ఆ ఆస్వాదన అనబడే ఖజానా ఎలా దొరుకుతుందో "గిరిధర్ వాణి" తెలియచేసింది". ఆ "ఖజానా" ఏవి తాళపు చెవికి ఓపెన్ అవుతుందో తెలియచేసారు. ఖజానా తాళపు చెవి అయిన కృపను వర్షింప చేస్తారు. 2008 వ సంవత్సరము "శ్రీరామ నవమి" ఉత్సవాల సందర్భంగా (13-04-08 నుంచి 15-04-08 దాకా) తెలియచేసిన ఈ అమూల్యమైన విషయాలనుఈ పుస్తకంలో పొందుపరచడం జరిగింది. ఇది చదివితే తప్పక "ఖజానా" చిరునామా దొరుకుతుంది

## ప్రార్థన

**సమస్తాన్ని తనలో కలిగి ఉండి**
**సమస్తమూ నిండిఉన్న**
**అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ ని**
**నా యజమానిగా స్వీకరిస్తున్నాను.**
**సర్వాధారుడైన నా ప్రభువు నిరాధారంగా**
**నాపై కృపను వర్షిస్తున్నారు అని విశ్వసిస్తున్నాను.**
**నా సమస్తానికి ప్రభువు అయిన**
**అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ కి**
**నా కృతజ్ఞతలు**

## ముందుమాట

లోక కళ్యాణాన్ని కోరుకునే "గిరిధర్ వాణి" ఆ పని చేయటానికి "గిరిధర్‌వాణి ఆనందనందనం" ను ఏర్పాటు చేసింది. ఈ ఆనంద నందనం విజయవాడ సమీపంలోని తాడేపల్లి వద్ద కలదు. ఇచ్చట ప్రతి గురు, ఆది వారాలలో గిరిధర్‌వాణి సత్యవర్ష అనే కార్యక్రమం జరపబడుతోంది. ఈ సత్యవర్షలో ప్రతి జీవికి, జీవి గురించిన సత్యాలు తెలియచేస్తోంది గిరిధర్‌వాణి. జీవి అసలు ఏ పనిమీద జన్మకి వచ్చింది?

ఆ పనిని ఎలా విజయవంతంగా పూర్తి చేసుకోవాలి?

భగవంతుడు అంటే ఏమిటి?

భగవంతుడిని ఎలా ఆస్వాదించాలి?

భగవంతుడితో ఉంటూ సంసారంలో ఎలా మెలగాలి?

సమాజంలో ఎలా ప్రవర్తించాలి? సమాజంతో ఎలా ప్రేమగా ఉండాలి?

లాంటి అనేక భగవత్ విషయాలను, అందరికీ అర్థమయ్యేలా ఏ సాధనా లేకుండానే బోధిస్తోంది గిరిధర్‌వాణి. ఈ సత్యవర్షలో అనేకమంది తడిచి ఆనందిస్తున్నారు. ధన్యులు అవుతున్నారు. గిరిధర్ వాణి వర్షించిన సత్యాలలోని కొన్నింటిని పుస్తకాల రూపంలో పొందుపరచటం జరిగింది. అందరూ వీటిని పదే పదే చదివి, అన్వయించుకుని, ఆనందించాలి అన్న ఉద్దేశంతోనే ఈ సత్యాలను పుస్తకరూపంలో వెలువరించటం జరుగుతోంది. వీటిని అందరూ చదువుతూ ఆనందిస్తూ తరించాలని కోరుకుంటూ...

-గిరిధర్ వాణి ఆనందనందనం

# కృప

## అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ జై !

ప్రతి జీవి భగవంతుడి నుండీ విడవడినది అని, ప్రతి జీవి భగవంతుడి పైనే ఆధారపడి వుందని గిరిధర్‌వాణి తెలియజేసింది.

ప్రతి జీవిలోనూ భగవంతుడి సత్తా, శక్తి యుక్తుల రూపంలో నెలకొని వుందని గిరిధర్ వాణి తెలియజేసింది.

భగవంతుడి నుండీ విడివడి ; విడవడినా భగవంతుడిపైనే ఆధారపడి :: ఆధారపడుతూ కూడా తనదైన సత్తాని స్వయంగా నిలుపుకున్న ప్రతి జీవి కూడా భగవంతుడే అని గిరిధర్ వాణి తెలియజేసింది. నిరూపించి చూపింది కూడా.

ప్రతి జీవి కూడా తనకు ఆధారమైన ; శక్తి, యుక్తుల రూపంలో తనలో నిండివున్న భగవంతుడిని ఉపయోగించుకుంటూ ఎడ తెగక అహర్నిశంగా తన divinity లో నిలబడి వుండగల్గితే అది జీవికి మహాభాగ్యం.

కానీ సంసారంలోను, తనదైన లక్షణాలలోనూ కూరుకుపోయిన జీవికి ఈ మహాభాగ్యం అందని పండు అయినది. అందని పండ్లు పుల్లన అని వదిలేయడానికి కూడా జీవికి మనసొప్పటం లేదు. ఎందుకంటే జీవికి తన divinity లో సదా నిలబడి వుండటమే నిజమని తెలిసిపోయింది. తెలిసిన నిజాన్ని అందుకోలేక, అందదులే అని వదిలేయలేక జీవి యాతన పడుతోంది. ఆ యాతన జీవికి భగవంతుడి మార్గాన్ని కూడా కష్టమని తోచేలా చేస్తోంది. ఆ యాతన జీవిని భగవంతుపై విశ్వాసాన్ని కోల్పోయేలా చేస్తోంది. ఆ యాతన జీవిని భగవంతుడి ఉనికినే తిరిగి ప్రశ్నించేలా చేస్తోంది. తెలియబడ్డ సత్యం సాధించటానికి ప్రాపంచికం అడ్డమనుకొని దానిని వ్యతుంది. సత్యాన్ని సాధించలేక ఆధ్యాత్మిక మార్గము కష్టమని భ్రమించి రెండిటికీ



చెడ్డ రేవడి లాగా వుంది జీవి బ్రతుకు.

ఈ అయోమయంలో పడకుండా జగన్నాథుని తనలో నిలుపుకుని, తను ఆ జగన్నాథునిలో నిలిచి ఆనదించడమే జీవికి మహా భాగ్యము.

తెలిసినా అందుకు లేని ఆ మహాభాగ్యాన్ని జీవికి అందించాలని గిరిధర్‌వాణీ నిర్ణయించుకోవటమే కృప.

ప్రతి జీవిపై గిరిధర్‌వాణీకి కలిగిన కృప.

తనదైన సత్యంలో తను నిలబడలేక, తనలో వున్న తన "ఖజానా"ని (భగవంతుడి సత్తా) ఎడతెగక అనుభవించటం రాక జీవి ఇబ్బంది పడుతోంది. తనకు తన divinity కి మధ్య ఏది అడ్డు వస్తోందో తెలియక ఇబ్బంది పడుతోంది జీవి. తనకు భగవత్ ప్రసాదమైన తన శక్తి యుక్తులు అంటే తన ఖజానాను ఎలా ఓపెన్ చేసి వాడుకోవాలో జీవికి తెలియబడటం లేదు. ఏదైనా సందర్భంలో ఓపెన్ అయిన ఖజానా ఎలా తిరిగి క్లోజ్ అయిపోతోందో, దానికి ఏది అడ్డు వచ్చిందో, తిరిగి ఎలా ఓపెన్ చేయాలో జీవికి తెలియబడటం లేదు.

తన ఖజానా తాళపు చెవి ఏమిటో జీవికి తెలియదు.

### జీవి ఖజానా తాళపు చెవే భగవంతుడి కృప :

గిరిధర్ వాణి, జీవికి తనదైన divinity ని అనందించకుండా అడ్డు వస్తున్న ఏమిటో వాటిని ఎలా నిరోధించాలో తెలియజేసింది. సహాయం అందని జీవికి అంతటి సహాయం అందజేయటమే గిరిధర్ వాణి కృప.

ఆ కృపే గిరిధర్ వాణి బిడ్డలకు తమ ఖజానాను ఓపెన్ చేసుకునే తాళపు చెవి.

ప్రతి జీవి తనదైన ఖజానాను (divinity) ని అనందించకుండా అడ్డు పడుతున్నవి సహజంగా, ఇంద్రియాలు ; అంతఃకరణ ; పదహారు కళలు ; అష్టైయిశ్వైలు. నీతి - నిజాయితీ ; సుఖ - దుఃఖాలు ; ప్రేమ ; సత్యము మొదలైనవి.



గిరిధర్ వాణి ఇక్కడ ఒక్కో విషయం ఎలా అడ్డుపడుతోంది. దానిని ఎలా ఎదుర్కోవాలి అన్న సంగతులను క్షుణ్ణంగా విశ్లేషిస్తోంది.

**1. ఇంద్రియాలు :**

ఇంద్రియాలు తనకూ, తన divinity కి మధ్య అడ్డుగోడ్లలా నిలుస్తున్నాయని ప్రతి జీవి సహజంగానే అనుకుంటుంది. అలాగే ఆధ్యాత్మిక సంబంధమైన ప్రతి మార్గంలోనూ ఇంద్రియాలనే ప్రధాన శత్రువుగా గుర్తిస్తారు. ఇంద్రియాల temptation నే జీవిని సత్యంలో నిలబడకుండా చేస్తున్నాయి. కళ్ళు నచ్చిన విషయాన్నే మరల మరల కోరుతాయి.

చెవులు ఇతరుల విషయాలని, తన గొప్పతనాన్ని వినటానికి ఉత్సహిస్తూ జీవిని ఇతరుల విషయాలు అనే తాళ్ళతో బంధిస్తాయి.

నోరు, రుచి మరిగి కడుపు మాట వినక తిని అనారోగ్యాన్ని తెస్తుంది. ఇతరుల తప్పులను నాలుకతో తుడుస్తూ మనలను చాకలి వాడిని చేస్తోంది. రుచి అనక ఇతరులను కోపిస్తోంది. ముక్కు శ్వాస పీలుస్తూ, శ్వాసతో పాటు గాలిలో వున్న అనేక దోషాలను పీలుస్తోంది.

స్పర్శ ఎన్ని రకాల ఆకర్షణలను లోబరుస్తోందో జీవిని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

ఇన్ని అవరోధాలను కలిగిస్తున్న ఇంద్రియాలను శిక్షించాలని, కట్టడి చేయాలని, జయించాలని రక రకాలుగా మనకు సలహాలు వినిపిస్తూ వుంటాయి.

సలహాలు అన్ని పాటించే ముందు, వాటిలో ఏ ఒక్కటినో adopt చేసుకునే ముందు ఒక్కసారి ఇంద్రియాలు మనకు ప్రసాదించిన భగవంతుడు వాటితో మనకు చేయదల్చుకున్న మేలు ఏంటో తెలుసుకుందాం.

భగవంతుడు మనకు నిరుపయోగమైనవి ఇవ్వడు కదా ! మరి ఇంద్రియాలను ఇచ్చారంటే దాని వెనుక వారి ఉద్దేశం ఏంటో తెలుసుకుందాం.

ఇంద్రియాలు మనం భగవంతుడిని feel అవ్వటానికి కారణాలు :

మనతో పాటు, మనలాగా, ఏక కాలంలో వ్యవస్థితం అవుతున్న భగవంతుడిని feel అవ్వటానికి అవసరమైన వాహకాలు. If you want to feel God in the



environment you should maintain Indriyas.

జీవి limited, limited అయిన జీవి unlimited అయిన భగవంతుడిని అస్వాదించటానికి ఒక్కో స్థితిలో ఒక్కోటి ఉపయోగపడతాయి.

స్థూలంగా జీవించి వున్న జీవి తన చుట్టూ వాతావరణంలో నిండిన భగవంతుడిని అస్వాదించటానికి ఇంద్రియాలు దోహదపడతాయనే ఉద్దేశమే జీవికి ఇంద్రియాలు ప్రసాదించటానికి కారణం.

భగవంతుడిని సృష్టిని చూస్తూ కంటితో ఆయన గొప్పదనాన్ని అస్వాదిస్తున్నాం. కనబడని చూడలేని భగవంతుడిని ఆయన యొక్క సృష్టి రూపంలో చూడటానికి అందున్న ఆయన చతురతను అస్వాదించటానికే కళ్ళు.

విసరంత విత్తనంలో మహావృక్షం, చెక్కలో దాగి వున్న అగ్ని, నదిలో నీటిని పీల్చని ఇసుక, చిత్రమైన ఎన్నో విషయాలు ఇది భగవంతుడికే సాధ్యమనిపించేలా మనకు ఆ క్షణంతో భగవంతుడిని దర్శించటానికి, ఉపయోగపడుతున్నాయి. కళ్ళు.

ప్రతి జీవికి ఆధారం భగవంతుడు. జీవికి ఆధారం శ్వాస.

అంటే జీవికి ప్రాణాధారమైన శ్వాస భగవంతుడే కదా. అంటే ముక్కు నిరంతరం ఆధారమైన భగవంతుడిని పీలుస్తూ, ఆయనతో పాటు వచ్చిన ఇతరులను వదులుతూ భగవంతుడిని feel అవ్వటానికి ఉపయోగపడుతోంది.

స్పర్శ, భగవంతుడి యొక్క వెచ్చదనాన్ని, చల్లదనాన్ని feel అవుతూ నిరంతరం భగవంతుడిని అస్వాదించటానికి ఉపయోగపడుతుంది.

శబ్దాతీతుడైన భగవంతుడు నీ రక్షణ కోసం చేస్తున్న సలహా అనే శబ్దాన్ని వినడానికి చెవులు ఉపయోగపడుతున్నాయి. జీవిస్తూ, భగవంతుడిని అస్వాదించటానికి అవసరమైన శరీరానికి కావల్సిన ఆహారాన్ని స్వీకరించటానికి నోరు. ఆ ఆహారంలో భగవంతుడు రుచిగా వుంటే దానిని అస్వాదించటానికి నాలుక. ఇంత మేలు చేస్తోన్న భగవంతుడితో lovely గా మాట్లాడానికి నోరు ఉపయోగపడుతున్నాయి.

ఇంద్రియాలు వివిధ భంగిమలలో భగవంతుడిని అస్వాదింపచేస్తుంటే, ఇంద్రియాలను ఎలా నిరోధిస్తాము ?

నిరోధిస్తే, నిరోధిస్తోంది ఇంద్రియాలనా ? భగవంతుడి ఆస్వాదననా ?

మరి ఇంద్రియాలు మేలు కే అనుకుంటే మరి ఏవో చూపి, వినిపించి, అనిపించి, తినిపించి tempt చేస్తున్నాయి కదా ?

**వీటికి సమాధానం :**

ఇంద్రియాల యొక్క అవశ్యకతను గుర్తించాలి.

వాటిని నియంత్రించటం తప్పని ఒప్పుకోగల్గాలి.

వాటిని ఉపయోగించుకోవాలని సంకల్పించుకోవాలి.

వాటిని వాడటం నేర్పమని భగవంతుడిని వేడుకోవాలి.

ఇన్నాళ్ళు misuse చేసుకున్నందుకు క్షమింపుకోరాలి. భగవంతుడిని feel అవ్వటానికి ఇచ్చిన ఇంద్రియాలతో భగవంతుడినే ఆనందించేలా చేయమని ఆయననే ఆశ్రయించాలి.

అప్పుడు ఆయన ఇచ్చే సలహా ; ఆయన మాటలలోనే :

"నేను మీకు ఇచ్చిన ప్రతిదీ మిమ్మల్ని పురోగతిలో నిలిపేవే. ఏవి నియంత్రించవద్దు. ప్రతిదాన్ని వాడుకోవాలి. వాడుకోవటం అంటే సద్వినియోగం చేసుకోవటం. ప్రతీ దానిని చూడండి కానీ దేన్నీ ఆశించొద్దు. ప్రతీ దానిని వినండి కానీ కోరవద్దు. అంటే చూస్తున్న, వింటున్న, తింటున్న ప్రతీది భగవంతుడిదే అనుకుంటే వాటిమీద  వ్యామోహం రాదు సరి కదా భగవంతుడి ప్రేమ కనిపిస్తుంది అక్కడ. ఇంద్రియాలకు ఆస్వాదింపబడుతున్నది. భగవంతుడే అని కలుగుతున్న ఆస్వాదనలో జోక్యం చేసుకోక వుండండి. భగవంతుడిదే అయినా ఆస్వాదనను తిరిగి కోరటం జోక్యమే. ఎందుకంటే ఆయన ఎప్పుడూ ఒకే ఆస్వాదన ఇవ్వరు కదా !

Calm గా ఏమీ అనక ప్రతీది ఆస్వాదించండి. ఏమైన అనాలనిపిస్తే ఆస్వాదిస్తున్న దానికి ఆధారం భగవంతుడు అని అనండి. ఆ భగవంతుడిని కృతజ్ఞతలు చెప్పుకోండి. భగవంతుడి గొప్పతనాన్ని గుర్తించి కృతజ్ఞతలు చెప్పుకున్న జీవి ఆ గొప్పతనం ముందు వెల వెల బోతుంది. అంటే calm అవుతుంది. తిరిగి calm గా



ఏమీ అనక ఆస్వాదించండి.  in prints పడవు. మీ ఆస్వాదనలో ఇతరుల ఆస్వాదన లెక్క కట్టకండి అరిషడ్వర్గాలు చెలరేగవు.

చూసిన, విన్న ప్రతిదీ నాది నాకు కావాలి అనుకోక "వాటిని సృజించిన భగవంతుడు నా వాడు, నా ఆస్వాదన భగవంతుడి ఆస్వాదన" అని అనుకోండి.

శరణాగతి అంటే శరణు వేడటం.

వేటిని శరణాగతి చేయాలంటే ఇంద్రియాలనే.

అంటే ఇంద్రియాలకు ఎప్పుడూ "భగవంతుడి పంచన పడివుంది. ఆయనను ఆస్వాదిస్తున్నాం మనం మిగిల్చుకోవాల్సింది. ఆస్వాదనను కాని కనబడే దానిని కాదు. కనబడేది ఆయనది. దానికి ఆధారం ఆయన. ఆయనను ఆస్వాదించాలి కానీ ఆయనది ఆస్వాదించకూడదు" అని చెప్పాలి.

ఇది శరణాగతి. ఈ శరణాగతి చెయ్యాల్సింది ఇంద్రియాలను. ప్రతీది భగవంతుడునని, వాటిని ఆశించకూడదని తెల్సిన ఇంద్రియాలు ఆధారమైన భగవంతుడి ఆస్వాదననే జీవికి అందిస్తాయి. కాని భగవంతుడి వస్తువుని కాదు.

**ఇలా ఇంద్రియాలను భగవంతుడికి శరణాగతి చేయటం వల్ల జీవి బలహీనతలనుండి బయట పడి బలవంతుడు అవుతున్నాడు.**

**ఇంద్రియాలు తనతో ఏకకాలంలో వున్న భగవంతుడిని ఆస్వాదిస్తూ అంటే present లో వున్న భగవంతుడిని ఆస్వాదింపచేస్తూ జీవికి సంతోషాన్ని ఇస్తాయి.**

ఈ శరణాగతిలో, ప్రతీది భగవంతుడికి సమర్పించి స్వీకరించి, ప్రతీది భగవంతుడిది అనుకుని స్వీకరించటం ఇలా రక రకాల పద్ధతులలో ఎవరికి అనువైనట్లు వారు చేయవచ్చు.

శరణాగతిలో వున్న ఇంద్రియాలే జీవి సంతోషానికి ఆధారం జీవి. సంతోషరూపుడైన భగవంతుడిని ఆస్వాదిస్తోంది ఇక్కడ.

శరణాగతిలో వున్న ఇంద్రియాల పని తీరుకు ఉదాహరణ :

1. ఒక అద్భుతమైన కట్టడం, స్త్రీ ఏదైనా కనిపించింది. అయితే ఏ భావమూ లేక చూస్తుంది కన్ను. లేదా ఇంతటిదానికి ఆధారం నా భగవంతుడు



అంటుంది నోరు. ఆ ఆధారం నాలోనూ వుంది కదా feel అవుతుంది స్పర్శ. అంతేకానీ నాకూ అలాంటిది కావాలి అనదు.

2. ఒక మంచి భక్తుడి గురించి వింది జీవి. "ఆహా ! ఆ భక్తికి నా తండ్రి సంతోషిస్తారు కదా !" అనో "దానికి ఆధారం నా తండ్రే కదా" అనో అనుకుంటుంది లేదా calm గా ఆస్వాదిస్తుంది. అంటే తనలో వున్న divinity ఆ భక్తిని స్వీకరిస్తుంటే తను సాక్షిగా వుంటుంది. భగవంతుడి పులకింతకు సాక్షిగా వుంటుంది.

అంతే కానీ నేనూ అలా చేయాలి. నా భక్తికీ బాబా సంతోషించాలి అనుకోదు. ప్రయత్నించదు. అప్పుడు automatic గా భగవంతుడు సంతోషించిన ఆ విషయం జీవికి adopt అవుతుంది.

3. ఒకరు పూర్తిగా ఉద్ధరింపబడ్డారు. వారిని చూస్తే శరణాగతిలో వున్న జీవి. ఆ ఉద్ధరింపును భగవంతుడిగా ఆస్వాదిస్తుంది. అంతే వెంటనే స్వయంగా ఉద్ధరింపబడకపోయినా ఆ ఉద్ధరింపు సువాసన అంటుంది. గుడ్డకి మల్లెవాసనలాగా, అంతేకానీ, నా ఉద్ధరింపు ఎప్పుడు ? నేను ఎలా తక్కువ ? నాకేంటి ? నేనేంటి ? వాడి ఎక్కువేంటి ? నా తక్కువేంటి అన్న విశ్లేషణలోకి వెళ్ళి అరిషడ్వర్గాలతో చర్చించదు.

శరణాగతిలో వున్న ఇంద్రియాలు ప్రతి చోట వున్న భగవంతుడిని feel అవుతూ వుంటాయి. అంత తేలికగా భగవంతుడి ఆస్వాదన ఇచ్చే ఇంద్రియాలను ఆపక, భగవంతుడి ఆశ్రయంలో వుంచాలి.

ఇంద్రియాలు భగవంతుడిని <u>ఆశ్రయిస్తే</u>,

జీవికి భగవంతుడిని <u>ఆస్వాదిస్తూ</u>,

<u>సంతోషిస్తుంది.</u>

ఆశ్రయం leads to ఆస్వాదన and ఆస్వాదన produces సంతోషం.



**సంతోషం : ఇంద్రియాలు భగవంతుడి ఆశ్రయంలో వుండి, సర్వాధారుడైన భగవంతుడినే ఆస్వాదిస్తున్నప్పుడు జీవికి కలిగేది సంతోషం.**

**2.అంతఃకరణ :**

**మనసు, బుద్ధి, చిత్తం, అహం :**

మనసును భగవంతుడు జీవికి ఇచ్చిన కారణం అది వేగవంతంగా ప్రయాణించగల్గటమే.

మనసు : అంటే ఒక ఊహ. మనసు చాలా fast గా పయనిస్తుంది. సర్వ వ్యాపకంగా వున్న భగవంతుడిని వెంబడించడానికి మనసు ఉపయోగపడుతుంది.

బుద్ధి : మనసు చేతిలోని camera. మనసు ఎంత దూరం వెళ్తుందో అంత దూరం వెళ్ళి అక్కడి భగవంతుడిని గ్రహించడానికి బుద్ధి ఉపయోగపడుతుందని భగవంతుడి ఉద్దేశం.

చిత్తం : బుద్ధి అనే camera లో తీయబడ్డ విశేషాల cassate. అవసరమైతే వేసుకుని recollect చేసుకోవచ్చు. లేదంటే ఆ కాసెట్ అలా పడి వుంటుంది.

అహం : మనసు పయనిస్తూ, బుద్ధి గ్రహిస్తూ, చిత్తం నిల్వ వుంచుకుంటూ వున్న భగవంతుడి లక్షణాలకు రూపం వస్తే అది అహం. అంటే ఏవైతే భగవంతుడి లక్షణాలను observe చేస్తున్నామో, అవి absorb అవుతూ ఒక form ఏర్పడుతుంది. observe చేసిన భగవంతుడి లక్షణాలను పోతపోస్తే ఏర్పడిన రూపం. అది ఏ జీవికి ఆ జీవిలానే అనిపిస్తుంది. లేదా తను ఆశ్రయించిన గురువు, దైవం రూపంలో అనిపిస్తుంది. ఏది ఆస్వాదిస్తున్నామో అదిగా మారటమే అహం.

ఒక్కసారి ఆలోచించండి. ఎంత మేలు కలిగించే అంతఃకరణను ఇచ్చాడో భగవంతుడు.

దానికి ఆయనకు ఎన్ని కృతజ్ఞతలు చెప్పినా సరిపోదు.

కానీ అంతఃకరణ side track పట్టింది జీవిలో.

మనసు వేగంగానే వుంది కాని అది భగవంతుడిని కాక సృష్టిలోని వింతలని,

విశేషాలనూ catch చేస్తోంది. బుద్ధి గ్రహిస్తోంది వాటినే, చిత్తం repeat చేస్తోంది. వాటినే. జీవికి adopt అవుతుంది. ఆ చిత్ర విచిత్రాలే.

ఇలా జరగటానికి కారణం ఇంద్రియాలు శరణాగతిలో లేకపోవటమే.

ఎందుకంటే కనపడుతున్న ఇంద్రియాలు, వాటి ప్రకోపాలే కనబడకుండా లోనున్న అంతః విషయాలకు బీజాలు. ఇంద్రియాలు దారి తప్పితే అంతఃకరణలో అరిషడ్వర్గాలు, దుష్టత్వము, develop అవుతుంది.

ఇంద్రియాలు అణిచివేయబడితే అంతఃకరణలో శూన్యము develop అవుతుంది. ఎందుకంటే మనసు పయనించదు బుద్ధి గ్రహించదు. చిత్తం record చేయదు. adoption జరిగి అహం develop కాదు. దానితో శూన్యం ఏర్పడి అదే భగవంతుడిగా అనిపిస్తుంది.

కానీ మనసు, బుద్ధి, చిత్తం, అహం correct గా పనిచేస్తే అవి రూపాంతరం చెందుతాయి.

ఎలా అంటే ...

మనసు ....→ స్పృహ

బుద్ధి .... → వివేకం ....→ ఎరుక

చిత్తం ....→ స్ఫూర్తి

అహం ....→ స్వ స్వరూపంగా

అంటే మనసు sharp అయి sides effect లేకపోతే దాన్నే స్పృహ అంటాము. మనసుకు, స్పృహకు, main difference మనసు భావపూరితం అయితే స్పృహ spontanious గా స్పందిస్తుంది.

అలాగే బుద్ధి గ్రహిస్తూ, వదిలేయాల్సినవి వదిలేస్తూ వివేకమై ఆ వివేకానికే లొంగక, మనసు ప్రయాణంతో సంబంధం లేకుండా ఎక్కడి అక్కడ విషయాన్ని ఎరుగుతూ ఎరుక అవుతుంది.

అలాగే చిత్తం record చేస్తూ, చేస్తూ, ఆ record ని మోయక ఎక్కడ కావల్సినది. అక్కడ గుర్తు చేస్తూ స్ఫూర్తి అవుతుంది. గ్రహించిన విషయాలు adopt



అవుతూ, "అది నేనే" అని develop అవుతూ వుంటుంది. "అహం", "అది నేనే" అక్కడ ఆగిపోయి అవతార పురుషుడో, దేవతా section లోనో ఇరుక్కోకూడదు.

"అది నేనే" అయినా "అదే నేను" కాదు అని అహాన్ని దాటి దానికి సాక్షిగా వుంటూ స్వరూప లక్షణాలు వచ్చి ఆ సాక్షిని ఆశ్రయించి అదే స్వస్వరూపం.

అంటే ...observe చేస్తున్నవి absorb అయి అదిగా అయిపోతున్నప్పుడు "అది నేనే" అని "నేనంటే అది మాత్రమే కాదు కదా" అని ఆ లక్షణాలను బంధింపబడక ముందుకు సాగితే "నేను" కూడా సాక్షి అవుతారు. అప్పుడు స్వరూప లక్షణాలు పాదాక్రాంతమైతే అది స్వస్వరూపము.

మరి అంతఃకరణ ఇంత ఉపయోగపడేది, దానిని వాడుకోవటం రాక, మనసుని, బుద్ధిని చంపేయాలి. వాటిని తలెత్తనీయకూడదు అంటారు.

లేక మనసు, బుద్ధిని ఎక్కడో ఎవరికో సమర్పించి శూన్యమవుతారు.

మనసు, బుద్ధి correct గా maintain చేసుకుంటే అహానికి బందీలు అవుతారు.

మనసు, బుద్ధిని శరణాగతి చేస్తారు. పెరగాల్సిన దానిని వంచితే ఎలా ? మనసు, బుద్ధి అనే కొమ్మలు ఎంత విరిగినా, ఇంద్రియాలు అనే వేర్లకు దిశా నిర్దేశం లేనప్పుడు మళ్ళీ కొమ్మలు పెరుగుతాయి.

కాబట్టి వంచాల్సింది, శరణాగతిలో వుంచాల్సింది మనసు, బుద్ధిని కాదు. ఇంద్రియాలు అనే వేర్లని. వాటి వల్లే అంతఃకరణ అడ్డంగా పెరుగుతోంది. అపసవ్య దిశలో. కాబట్టి ఇంద్రియాల.ు శరణాగతిలో వుంచితే అంతఃకరణ net work correct గా వుంటుంది. అంతఃకరణలో. అంతేకానీ మనసు అణిచి, బుద్ధిని చంపి, చిత్తాన్ని కట్టి, అహాన్ని cross చేస్తే net work correct గా వుండదు. develop కావాల్సిన వాటిని అణిస్తే ఎలా.

మనసుతో భావంతో భగవంతుడిని ఆస్వాదిస్తూ, భావాతీతమై స్పృహగా మారి ఎక్కడికక్కడ భగవంతుడిని ఆస్వాదిస్తుంది. బుద్ధి, ఇదీ, అదీ భగవంతుడి విషయాలను గ్రహిస్తూ, గ్రహించాల్సింది భగవంతుడిని కానీ ఆయన విషయాలను

కాదు అని తెలుసుకుని వివేకమై, only భగవంతుడినే గ్రహిస్తూ ఎరుక అవుతుంది.

చిత్తం స్ఫూర్తి అవుతుంది.

అహం, తనని (కొందరికి ఆ లక్షణాలు తన గురువు, దైవంలాగా కనిపిస్తే ఆ రూపాన్ని) వాటి సాక్షిగా స్వస్వరూపంగా వుంటుంది. ఈ అవగాహన జీవి ఎంతైనా అవసరం.

ఇది లేక యాతన పడుతున్న జీవికి, ఆ అవగాహన కల్పించడమే <u>భగవంతుడి కృప</u>.

ఆ అవగాహనే ఖజానా తాళాన్ని తెరిచేది.

కానీ ఆధారమైన భగవంతుడిని చూడటమే సత్యం కాబట్టి, ఆ అవగాహనకు ఆధారమైన భగవంతుడి కృపనే ఖజానాతాళపు చెవిగా గ్రహించటం, ఒప్పుకోవటం జరిగింది.

ఇలా బాహ్య ఇంద్రియాలను శరణాగతిలో వుంచటం వల్ల అంతః ఇంద్రియాలైన మనసు, బుద్ధి, చిత్తం, అహం పెరగాల్సిన తీరున పెరుగుతాయి.

ఇంద్రియాలు, అంతఃకరణ సరైన రీతిలో వాడబడితే జీవికి, జీవి divinity కి మధ్య అడ్డురానేరావు. పై పెచ్చు అవే మరింతగా మార్గాన్ని తగ్గిస్తూ, గమ్యాన్ని సాక్షాత్కరింపచేస్తాయి. ఇంద్రియాలు present లో వున్న భగవంతుడిని ఆస్వాదింపజేస్తూ సంతోషాన్ని ఇస్తే,

అంతఃకరణ త్రికాలాల్లో వున్న భగవంతుడిని ఆస్వాదింపచేస్తూ ఆనందాన్ని ఇస్తుంది.

| |
|---|
| **ఆనందం :** సంతోషంగా వున్న జీవి అంతఃకరణ త్రికాలాల్లో వున్న భగవంతుడిని ఆస్వాదింపచేస్తున్నప్పుడు జీవికి కలిగేది ఆనందం. |

మనసు, బుద్ధి ఎటైనా ప్రయాణిస్తూ, గ్రహించగలవు. కాబట్టి చిత్తం record చేస్తూ, అహం adopt చేసుకుంటుంది. కాబట్టి 3 కాలాల్లో వున్న భగవంతుడిని ఆస్వాదింపచేయగలదు అంతఃకరణ.



**3) పదహారు కళలు :**

అంతఃకరణ development లో అనేక మార్పులు ఏర్పడతాయి. అనేక దశలు వుంటాయి. ప్రతీ దశా uplift లో past కాబట్టి, ప్రతీ దశా అదే final లాగా అనిపిస్తూ జీవిని తప్పుదోవ పట్టిస్తాయి.

కాబట్టి అంతఃకరణ correct గా develop అయి జీవికి ఆనందం రావాలంటే ఈ uplift లోని దశలు తెలుసుకోవాలి. వాటిని మెట్లులాగా ఎలా వాడుకోవాలో తెలుసుకోవాలి. ఒక్కో దశని ఒక్కో కళగా వర్ణిస్తే సుమారుగా 16 కళలు గురించి తెలుసుకోవాల్సి వుంది.

ఆధ్యాత్మికంగా వాటి పేర్లు ఏమై వున్నా మన గుర్తింపు వీలుగా ఆ 16 :

ఇవి రావాల్సిన కళలే. కానీ వాటి అవగాహన లేకపోతే ఆ కళలే పూర్తి result ని అందుకోనివ్వక, ఆ కళలకే బందీని చేస్తాయి.

**1) మనసుకి - మనసు వుండటం :** కళలో అంటే మనసు పూర్తి స్థాయిలో భావ పూరితంగా వుంటుంది. భావంతో భగవంతుడి ఆస్వాదనను కలిగిస్తుంది. ఇది తొలికళ. రావాల్సిందే కానీ అడ్డుకోవాల్సింది కాదు. అయితే భావాతీతం అవ్వాలి. భావాతీతం అయినప్పుడు శూన్యమైతే బాలేదని తిరిగి భావంలోనే వుంటూ ఆ కళకే బంధీ కాకూడదు. భావం అంటే లేనిది కాబట్టి ఈ కలలోనే బంధీ అయితే అది మాయ అవుతుంది కదా. అంటే ఏ భావమైనా మనలిని వాడేసుకుంటుంది.

భావం మనకి ఉపయోగపడితే నిజమే.

భావానికి మనం ఉపయోగపడితే అంటే అలవాటు అయితే మాయే.

తొలి కళ వుండాల్సిందే కానీ తొలి కళలోనే ఉండిపోకూడదు. ఎందుకంటే ఒక దశలో భావం లేనిదే ఒప్పుదల రాదు. మరో దశలో భావం వుంటే uplift రాదు.

**2) మనసుకి - బుద్ధి :**

అంటే మనసే గ్రహిస్తూ వుంటుంది.

అంటే భావంలోనే గ్రహింపు వస్తుంది.

అంటే భావం నిజం కాదని గ్రహింపు వస్తుంది.

దానితో భావాతీతమవుతుంది. దానితో ఏర్పడ్డ వైరాగ్యమే నిజమనిపిస్తుంది. ఆ వైరాగ్యమే ఏర్పడ్డ స్థితే నిజమనిపిస్తుంది. ఈ కళా వుండాల్సిందే. అప్పుడే భావాన్ని దాటకలం, కానీ అందే బందీ అయితే స్థితి ఏర్పడుతుంది.

**3) మనసుకి – ఎరుక :**

మనసు భావం నిజం కాదని భావిస్తుంది.

ఇది నిజమేమోనని విషయాన్ని ఎరుగుతూ వుంది.

అంటే ఆ ఎరుక కూడా ఇది ఇలా కదా, అది అలా కదా అని భావిస్తున్నప్పుడు ఏర్పడినదే.

ఈ కళా ఆ time లో ఏర్పడాల్సిందే. అప్పుడే నిజాన్ని తెలుసుకోవటం start అవుతుంది.

ఇక్కడే ఆగిపోతే భావంతో గ్రహించటమే అలవాటు అయిపోయి ఆగిపోతాము. అది అవోనికి adopt కాదు.

Research start అయ్యేది ఇక్కడే. ఈ కళలోనే కాబట్టి ఖచ్చితంగా వుండాలి. అలాగే దీన్ని అవగాహన చేసుకోకపోతే research తగ్గిపోయేది ఇక్కడే.

భావంలో ఎరిగినది adopt అయితే సత్యం.

కలలో చూసిన పండు తిన్నప్పుడే కదా ఆకలి తీరేది. Taste తెలిసేది.

భావంలో ఎరుక course complete అయిపోయినట్లు కూడా భ్రమింపచేసి, కూర్చున్న కొమ్మనే నరుక్కునట్లు చేస్తుంది.

**4) మనసుకి – స్పృహ :**

మనసు భావిస్తూ, అది నిజం కాదని గ్రహించి, నిజాన్ని ఇది అని భావిస్తూ వుంటుంది. భావిస్తున్నప్పుడు భావన ఆగిపోయి ఎరుక అవుతూ వుంటుంది. అంతే ఇదీ అదీ భావిస్తూ ఎరుగుతున్న మనసులో భావం ఆగిపోతుంది. కానీ తెలియబడుతూనే వుంటుంది. దానంతట అది విషయం మనసుకి తెలియబడుతూ వుంటుంది. పై మూడు కళలను ఈ దశలో కూడా వుంటే ఉపయోగమే. ఆ కళలు వల్ల దానంతట



అది తెలియబడుతున్నది. బుద్ధి గ్రహిస్తూ మనసు ... స్పృహగా మారటానికి help అవుతుంది. లేదంటే ఈ కళలో ఆగి ఏవో విషయాలు తెలియబడుతూనే వుంటాయి. తెలుసుకుంటునూ వుంటాయి. కానీ స్వరూప upliftment కి ఉపయోగపడవు. తెలుసుకున్న విషయాలు.

ఒక కళలో బందీ కాకూడదు, వదిలేయకూడదు. అవగాహన వుండాలి. అప్పుడే మనం అన్ని కళలూ కలిగి వుండగలం.

లేదంటే ఒక్కోటి వస్తుంది, పోతుంది.

**5) బుద్ధికి – మనసు :**

Camera అయిన బుద్ధి భావనా చిత్రాలను తీస్తుంది. అంటే బుద్ధి భావిస్తూ వుంటుంది. ఇదీ వుండాల్సిందే ఎందుకంటే బుద్ధి ఇటు వెళ్ళాలేమో అని భావిస్తేనే అటుగా వెళ్ళి పని చేయగల్గుతుంది. బుద్ధితో మనం గ్రహిస్తూ పోతున్నప్పుడు విషయం అవగాహన కాకపోతే, రెండు మార్గాలు వుంటే వాటిని ఊహించగల్గాలి బుద్ధి.

ఉదా : ఒక బుక్ చదువుతున్నప్పుడు ఒక సందేహం వస్తే, బుద్ధి అక్కడ ఆగక, సమాధానం ఇదేమో అని ఊహించి, ముందుకు వెళ్ళ గల్గాలి కదా. లేకుంటే అక్కడే ఆగిపోతాం.

అలాగే ఇదేమో అని ఊహించుకుని Confirm చేసుకోక సమాధానపడిపోతే కూడా అక్కడే ఆగిపోతాం.

So, బుద్ధి guess చేస్తూ, confirm అయ్యేదాకా ముందుకు పోవాలి. బుద్ధి గెస్ చేయడం ఎంత ముఖ్యమో ఆ భావంలో ఆగిపోకుండా వుండటమూ అంతే ముఖ్యం.

**6) బుద్ధికి – బుద్ధి :**

గ్రహిస్తున్న బుద్ధి, మార్గంలో వచ్చిన సందేహాలకు సమాధానం కూడా గ్రహించగల్గుతుంది. దాంతో ఆ గ్రహింపులోనే వుండిపోయే ప్రమాదం వుంది. అంటే జ్ఞానం ఏర్పడుతూ వుంటుంది. జ్ఞానం అంతులేనిదే భగవంతుడిలాగా. కాబట్టి అనంతంగా జ్ఞానం తెలియబడినా అది theory నే practical కావాలి కాబట్టి ఈ

కళ వుండాలి కానీ ఈ కళ ఒక్కటే వుంటే జ్ఞాని అవుతాం కానీ స్వస్వరూపంలో నిలబడలేం. theory తెలియాలి. ఎందుకంటే map లేనిదే ఎలా ?

కానీ theory నే వుండకూడదు.

**7) బుద్ధికి – ఎరుక :** బుద్ధి ఊహిస్తూ, గ్రహిస్తూ, గ్రహించిన దానిని ఎరుగుతూ వుంటుంది. అంటే బుద్ధి బాహ్యాన్నే చూడగలదు కాబట్టి బాహ్య లక్షణాలనే ఎరుగుతూ వుంటుంది. కానీ మర్మాన్ని విప్పలేదు. బాహ్యం నుంచే లోపలికి వెళ్ళగలం కాబట్టే ఈ కళా వుండాలి. అంతరంగా వెళ్ళాల్సింది వుంది కాబట్టి ఈ కళలోనే ఆగిపోకూడదు.

**8) బుద్ధికి స్పృహ :** బుద్ధి Spontanious గా అప్పటికప్పుడు భగవంతుడిని గ్రహిస్తుంది. అప్పటి కప్పుడు spontanious గా react కాగల్గటం మంచిదే. ఎందుకంటే జరుక్కున్నప్పుడు భగవంతుడిని ప్రార్థించాలని, ఎవరైనా దండెత్తితే భగవంతుడిని ఆశ్రయించాలని, గ్రహింపుకు రావాలిగా. లేదంటే అయ్యో ! అని బాధపడటం తప్ప తొలగించుకునే ఉపాయం రాదు. కాబట్టి ఈ కళ కావాలి. అలాగే spontanious గా react అవ్వడానికి సందర్భం ఎదురు కానప్పుడు భగవంతుడి ఆస్వాదన రాదు. ఈ కళ ఒక్కటే వుంటే విషయం వుంటేనే ఆస్వాదన వస్తుంది. కాబట్టి ఈ కళా వుండాలి. ఇది మాత్రమే వుంటే కష్టము.

**9) ఎరుకకు మనసు :**

ఎరుక అంటే గ్రహింపులోకి రావటం.

బుద్ధి కూడా గ్రహించటమే చేసేది.

కానీ బుద్ధి చూసిన దానిని గ్రహిస్తే.

చూసినా, చూడకపోయినా గ్రహింపులోకి వస్తే ఎరుక అంటారు. గ్రహించటానికి అలవాటు పడ్డ బుద్ధి, చూడకుండా కూడా గ్రహించే స్థాయికి మారుతుంది. దాన్నే ఎరుక అన్నాము.

కానీ ఎరుగుతున్న విషయం వెనకాలా వేగంగా పయనించడానికి మనసు కావాలి. అప్పుడే ఏ విషయం miss కాకుండా పట్టుకోగలం. దానంతట అదే



ప్రయత్నం లేకుండా, శ్రమ లేకుండా తెలియపడుతోంది. పట్టుకోగల్గుతున్నాం కదా అని అనిపించి ఆగిపోదామా ఆ స్వేచ్ఛని ఆనందించేస్తూ ఆగిపోతాం. స్వేచ్ఛగా వుంటూ ముందుకు పోవాలి.

తెలియబడుతోంది శ్రమ లేకుండా అని స్వేచ్ఛగా వుంటే అది adopt కాక, స్వేచ్ఛ misuse చేసినట్లు అవుతుంది. తెలియబడ్డ దానికి confirmation రాదు.

**10) ఎరుకకు బుద్ధి :**

దానంతట అది గ్రహింపులోకి వస్తున్నప్పుడు, వచ్చిన వాటిని decode చేసుకోగల్గుతాము. ఈ కళ ద్వారా, లేదంటే ఏదో flow లో తెలియడుతుంది. మాట్లాడేస్తాం కానీ మన బుద్ధి దానిని గ్రహించలేదు. కాబట్టి ఈ కళ అత్యవసరం. అది లేకపోతే మనం ఏదో మాట్లాడుతూ ఎదుటివారికి ఉపయోగపడతాం. కానీ మాట్లాడింది గ్రహించలేక మనకి మనం ఉపయోగపడటం. ఈ కళ వుండాలి దానితో పైవి, కింద వివరించబోయేవి కూడా వుండాలి. లేదంటే గ్రహించిన దానిని handle చేసుకోవటం, express చేయటం రాక పూర్తిగా రాణించలేరు.

**11) ఎరుకకి ఎరుక :**

దానంతట అది విషయాలను తెలియజేస్తుంది. తెలుసుకుంటూ వుంటాం. తెలియబడుతున్నది ఎరుగుతూ వుంటాం. అంటే ఏమి తెలియబడుతోందో మనకి కూడా అనుభవం వస్తుంది. మనకి పువ్వు వాసన కలిగి వుంది. అని తెలియపడితే, వాసన కూడా అనుభవంలోకి వస్తుంది. మంచి కళే. వుండాల్సిన కళే. ఇది వుంటేనే theory, practical లోకి convert అవుతుంది. కానీ ఇక్కడ ఆగిపోయే ప్రమాదం వుంది. ఎలాగంటే ...theory కి నిదర్శనం మనకి కనిపిస్తుందిగా, అంతా అయిపోయింది అనుకుంటాం. కానీ practical కి confirmation వుండాలిగా. వుండకపోతే అది నిజం కాదు, మాయేగా. అంటే మనం పూల తోటలో నిలబడి, పువ్వుకి వాసన వుంది అని తెలుసుకుని, వాసనను అనుభవించాం. అవటానికి మన ముక్కుకి ఆ వాసన అంటాలి. అది తర్వాత మన ద్వారా, ఇతరుల ద్వారా తిరిగి పీల్చబడి confirm అవ్వాలి. లేదంటే authorised result కాదు అది. కాబట్టి

ఈ కళలో వచ్చిన practical result confirm అయ్యేదాకా maintain చేసుకోవాలి.

అయితే practical result వచ్చే సరికి నాది correct అని ఎవరికి వారే అనుకుని, నాదే correct అని చెప్పు అని ఒత్తిడి చేసే ప్రమాదం వుంది. నాదే కరెక్ట్ అని అనటం ఎంత మూర్ఖత్వం.

నీకు తెలియబడ్డ విషయం నీకు మరింత uplift అవ్వాలి కానీ మూర్ఖత్వంలోకి నెట్టకూడదు.

ఇది కరెక్ట్ అనుకుంటూ పోతే ముందు అడుగు పడుతుంది. ఇదే కరెక్ట్ అని మొండికేస్తే ఇదే ఫైనల్ అనుకుని అడుగు ముందుకు పడదు.

మన experience మనల్నే భగవంతుడికి దూరం చేసే ప్రమాదం వుంది. కాబట్టి అక్కడ ఎరుకకి స్పృహ వుండాలి. ఎరుగుతున్న చోటనే భగవంతుడు ఇంకా వున్నాడనే స్పృహ వుండాలి.

**12) ఎరుకకి స్పృహ :** ఇందాక అనుకున్నట్లు ఎరుకకు స్పృహ వుండాలి అంటే తెలియబడుతున్న విషయం దగ్గరే, ఇంకా వుంది అని స్పృహ వుండాలి. అయితే ఆ స్పృహ మనకి అందుతున్న దానిని వదిలి, ముందుకు పరిగెట్టించకూడదు. తీవ్ర ప్రయత్నంలోకి నెట్టకూడదు. అలాగే భగవంతుడు ఇంకా వున్నాడు. అనే స్పృహ, తెలియబడుతుంది. దానిని ఆస్వాదించకుండా అడ్డుపడే అవకాశం వుంది. కాబట్టి విషయం ఇది అని ఈ కళ గురించి తెలిసి వుండాలి.

**13) స్పృహకి మనసు :**

స్పాంటేనియస్‌గా స్పందించటమే స్పృహ.

ఆ స్పృహ వేగంగా పయనించే మనసు లక్షణాన్ని కలిగి వుండాలి. అప్పుడే ఉపయోగం. లేదంటే స్పాంటేనియస్‌గా స్పందించటం ఏదైనా సందర్భం వున్నప్పుడే కదా జరిగేది. అదే స్పృహకి మనసు వున్నప్పుడు సందర్భం లేకపోయినా వేగంగా పయనిస్తుంది. స్పందిస్తుంది. నిజమైన సందర్భం లేకపోయినా ; సందర్భాన్ని ఊహించి స్పందించగలం. ఇది ఖజానా తవ్వటానికి ఉపయోగపడుతుంది. అనంతమైన ఖజానాని



తవ్వాలంటే సందర్భాన్ని మనమే ఊహించి స్పందించగలగాలి.

అయితే ఎప్పుడూ ఏదో ఊహిస్తూ, స్పందిస్తూ వుంటూ ఊహలో కనిపించిన దానినే, ఆ లక్షణాలనే తెలుసుకుంటూ ఎడాప్ట్ చేసుకుంటే, భగవంతుడి లక్షణాలనే కలిగి వుంటాం. కానీ సాక్షి కాలేం. భగవంత్ లక్షణాలను అనుభవిస్తూ ఆ అనుభూతికి సాక్షిగా వుండటం అనేది జరగదు. ఈ కళకే పరిమితం అయితే.

**14) స్పృహకి బుద్ధి :**

స్పృహ స్పందిస్తూ వుంటుంది. సందర్భం ఊహిస్తే అప్పుడు అందులో విషయాలను స్పృహ గ్రహిస్తుంది. అంటే గుర్తులో వుంటుంది. దానితో చతురత డెవలప్ అవుతుంది. ఒక సందర్భాన్ని క్రియేట్ చేయటం, దానికి స్పందించటం ఆ స్పందనను రికార్డ్ చేసుకోవటం, దానిని అప్‌లిఫ్ట్‌కి వాడుకోవటం బాగా వస్తుంది. ఈ కళ వల్ల, ఈ కళవల్ల పైన చెప్పినట్లు భగవత్ లక్షణాలలో ఇరుక్కుని ఆగిపోరు. అలా అని సాక్షి కాలేరు. సందర్భాన్ని క్రియేట్ చేసి, దానిలో ఇరుక్కోక, బయట ఉండి స్పందిస్తూ వుండటం వల్ల ఖజానాని తవ్వటానికి ఎంతో ఉపయోగపడుతుంది. సాక్షి కాలేం కాబట్టి ఇది ఒక్కటి సరిపోతుంది.

**15) స్పృహకి ఎరుక :** సందర్భాన్ని క్రియేట్ చేసుకుని, ఇంటా బయట వుండి స్పందిస్తున్నప్పుడు గ్రహించిన విషయాలను ఎరుగుతూ వుంటాం. ఈ కళ వల్ల పై కళలో వచ్చిన theory కి ఈ కళ వల్ల ప్రాక్టికల్ జరుగుతుంది. ఆ ప్రాక్టికల్‌కి కన్‌ఫర్మేషన్ వచ్చేదాకా వుండాలి. అంటే నీకు వచ్చిన రిజల్ట్‌ని నువ్వు తిరిగి produce చెయ్యగల్గాలి. దానిని తిరిగి సందర్భం వచ్చినప్పుడు apply చేసుకోవాలి. లేదంటే చివరి మెట్టు దాకా ఎక్కాక ఆగినట్లు వుంటుంది.

**16) స్పృహకి స్పృహ :** పైన చెప్పినట్లు practical experience ని ఈ కళ కూడా వుంటే reproduce చేయగలం. ఖజానాను తవ్వగలం. ఈ ఒక్కటి ఉంటే సరిపోదు, ఖజానాను వాడేసే ప్రమాదం వుంది.

మనసు మాత్రమే నాలుగు కళలతో వికసిస్తే భావంలో భగవంతుడిని ఆస్వాదిస్తాం. బుద్ధి మాత్రమే నాలుగు కళలతో వికసిస్తే జ్ఞానంలో భగవంతుడిని ఆస్వాదిస్తాం.

స్పృహ మాత్రమే నాలుగు కళలతో వికసిస్తే భగవంతుడి లక్షణాలను భగవంతుడిగా భావించి ఆస్వాదిస్తాం.

అలా కాక 16 కళలూ ఏకకాలంలో వికసిస్తే, maintain అయితే ఊహలో, జ్ఞానంలో, ఆత్మగా, బ్రహ్మంగా కాక వీటి అన్నిటికీ ఆధారమైన భగవంతుడితో ఆనందిస్తాం. ఆస్వాదిస్తాం. 16 కళలూ వున్న జీవి వేటిని అంటక సాక్షిగా తను తనుగా ఉండగల్గుతుంది. అలా ఉన్న జీవి తన అన్ని లక్షణాలకూ సాక్షిగా ఉంటూ ఆనందిస్తుంది. వేటినీ అంటక, ఎక్కడా ఆగక, ఏదో ఒకటి కాక తను తనుగా ఉంటూ, తన సమస్తానికి సాక్షి అయిన జీవికి తన సమస్తమూ పొందుతున్న సుఖాన్ని చూస్తే వచ్చేది ఆహ్లాదము. కళలు అందరికీ అన్నీ ఏర్పడుతూ వుంటాయి. కానీ ఒకటి రాగానే ముందుది నిలువదు. లేదా వచ్చిన దానిలో జీవి ఆగిపోయి భావుకుడో, జ్ఞానిగానో, ఆత్మగానో, బ్రహ్మంగానో అయిపోతున్నాడు.

అలా జరగకుండా divinity తో వుండాలంటే మాత్రం 16 కళలూ తెలుసుకుని, అవగాహన కలిగి వుండాలి.

Train ఎక్కిన మనిషి తన గమ్యం వచ్చేదాకా, మధ్యలో ఎంత అందమైన Station వచ్చిన ఎలా ఆగిపోడో అలాగే జీవి ఎన్ని కళలు వచ్చినా ఆగిపోకూడదు. వస్తే రానీయండి వాటికి సాక్షిగా వుండటమే ఎవరి పురోగతికి వాళ్ళు సాక్షిగా వుండటమే.

ఈ పదహారు కళలు కలిగి : నిలిచి వున్న జీవి తన ఖజానాను తానే తవ్వుకుని, ఆస్వాదిస్తూ ; ఆ ఆస్వాదనకు తానే సాక్షిగా కలిగి వున్నప్పుడు ఆ జీవికి కలిగేది **ఆహ్లాదము.**

ఆహ్లాదంగా వుంటాడు సాక్షి అయిన ఆ జీవి.

16 కళలూ వుంటే కాని చాలదు. వాటికి సాక్షిగా వుండాలి. ఉంటే ఆ కళల in and outs తెలిసి వాటిని Grip చేసుకోగల్గాలి.



ఇలా ఈ కళలకి సాక్షిగా వుంటే జీవికే అంతఃకరణ పూర్తిగా develope అయి స్వస్వరూపంలోకి నడుస్తారు. "నేను" అన్న చట్రానికి కూడా fix కాని గొప్ప స్థితికి చేరుతారు.

16 కళలూ జీవమైతే, వాటికి సాక్షిగా నిల్చిన జీవే నిత్య జీవి. క్షణ క్షణం మారే భగవంతుడి లక్షణాలలో కాక, ఆ లక్షణాలకు సాక్షిగా నిలిచిన జీవి సుస్థిరుడు.

ప్రతి కళా తక్కువ స్థాయిలోనో, ఎక్కువ స్థాయిలోనో భగవంతుడి ఆస్వాదన కల్గించేదే. మనం చెయ్యాల్సింది ఆస్వాదన వస్తోందని ఎక్కడా ఆగకూడదు. అంటే దాన్నే repeat చేసుకోకూడదు. ఇంకా వుంది కదా అని ఆస్వాదన వదిలి తొందర పడకూడదు. ఆ మార్పు సాక్షిగా వుండాలి. మార్పుకు సాక్షిగా వున్న జీవే <u>ఉత్సాహంగా</u> వుంటుంది.

**ఉత్సాహం :**

జీవి తనలోని progress కి సాక్షిగా వున్నప్పుడు వచ్చేది ఉత్సాహం. ఎక్కడా ఆగక, ముందుకు పోతున్నప్పుడు గమ్యానికి దగ్గర అవుతున్నాయని కలిగేదే ఉత్సాహము.

**4. ఇష్టాఇష్టాలు :**

జీవికి తన divinity ని ఆస్వాదించడానికి ఇష్టాయిష్టాలు అడ్డువస్తున్నాయి.

భగవంతుడంటే ఇష్టం వుండాలి. కానీ ఆ ఇష్టమే భగవంతుడి విషయాలపై మరల కూడదు. అప్పుడు ఏదో ఒక మార్గంలోకి వెళ్ళి ఇరుక్కునేలా చూస్తుంది ఆ ఇష్టం.

అంటే తపస్సు చేయాలి. యోగం నేర్చుకోవాలి అని ఏదో ఒక interest ఏర్పడి, అదే గమ్యంగా ఏర్పడి దానిని సాధించటంలో పడిపోతాము.

నాకు ఖాళీగా వుంటే ఇష్టం. calm గా వుండటం ఇష్టం లేదు. ఇలా వున్న ఇష్టా ఇష్టాలు జీవిని సత్యంలో కాక స్థితిగతులలో ఇరుక్కునేలా చేస్తుంది.

అంటే ఒక స్థితి ఇష్టంపై దానిలో నిలవడం, మరో స్థితి అయిష్టమై వదిలివేయడం జరుగుతుంది.

కళల విషయంలో చెప్పుకున్నట్లు ఏ ఒక్క కళ వున్నా సరిపోదు. ఏ ఒక్క కళా లేకపోయినా కుదరదు. అంటే అన్నిటిలో వుండాలి అంటే అయిష్టం వుండకూడదు. ఎక్కడో ఒక చోట ఆగకూడదు అంటే ఇష్టం వుండకూడదు దేని మీద.

సహజంగా జీవి ప్రాపంచిక ఇష్టాఇష్టాలను భగవంతుడి కోసం త్యాగం చేసి maintain అవ్వగలుగుతోంది. కానీ ఆధ్యాత్మికంగా తెలియకుండానే ఇష్టాఇష్టాలను maintain చేసుకుంటూ స్థితిగతులలో ఇరుక్కుని ప్రయాణాన్ని ఆలస్యం చేసుకుంటోంది. నాకు భగవంతుడంటే ఇష్టం. ఒక్క క్షణం కూడా waste కాకుండా నా uplift జరగాలి. నేను పూర్తిగా భగవంతుడిని అర్థం చేసుకుని ఆయనతో జత కూడాలి. నాకు ఇంకేమీ వద్దు. తొందరగా పొందేయాలి." ఇది ఒక రకమైన ఇష్టం. ఇది జీవిని నిరంతరం అన్వేషణలోకి నెడుతూ present లో ఎదురైన భగవంతుడిని ఆస్వాదించనీయక ముందుకు అడవులలోకి నెడుతుంది.

"నన్ను చూసి భగవంతుడు మెచ్చుకోవాలి. నేను చేసే ప్రతీది భగవంతుడికి సంతోషాన్ని ఇవ్వాలి. అసలు నేను చేసే ప్రతీది భగవంతుడికి నచ్చాలి". ఇది మరో ఇష్టం. ఇది జీవిని అహంకారంలోకి నెడుతుంది. ఇదే అహంకారానికి నిదర్శనం. ఇది జీవి చేత ఏవేవో చేయించి అభిమానం, మమకారంలోకి నెడుతుంది.

భగవంతుడిని ఆశ్రయిస్తే, శరణాగతి చేస్తే అప్పుడు వారి స్ఫూర్తి ప్రకారం నడిస్తే ఆ నడక భగవంతుడు నచ్చి మెచ్చేలాగా వుంటుంది. కానీ అనంతుడైన భగవంతుడిని మెప్పించటానికి ప్రయత్నిస్తే అంతకన్నా పెద్ద పని ఇంకోటి వుండదు.

ఇష్టాయిష్టాలు జీవికి తనదైన గమ్యాన్ని ఏర్పరుస్తాయి. కానీ భగవంతుడు ఆ గమ్యానికి అవల కూడా వున్నాడు. కాబట్టి జీవి భగవంతుడిని పూర్తి స్థాయిలో ఆస్వాదించలేకపోతోంది.

So, జీవి ఇష్టాయిష్టాలను maintain చేయకూడదు. అంటే, జీవి శరణాగతి చేసి ఇంద్రియాలతో వుంటూ, అంతఃకరణ development లో ఆగక, ఏది ఎలా ఎదురైతే ఆ రోజు అది భగవంతుడి నిర్ణయంగా భావించాలి. మనం involve కాక



ఎదురైన విషయాన్ని, progress సాక్షిగా చూస్తూ వుంటే ఇష్టాఇష్టాలు develop కావు. ఇలా వుండాలి, వుండకూడదు అనే సంకల్ప వికల్పాలలో కాక, భగవంతుడే వుంచేవాడు. మలిచేవాడు అని ; వారి చేతిలో పనిముట్టుగా వుండటమే నిజం.

అప్పుడు ఆయన మనల్ని తనకు అనుగుణంగా మలుస్తూ, మనల్ని ఆనందింపజేస్తారు. వారూ ఆనందిస్తారు.

ఇష్టా ఇష్టాలకు బంధింపబడని జీవి అభిమాన, అహంకారాలలో పడక ఎల్లప్పుడూ చైతన్యాన్ని అనుభవిస్తూ వుంటుంది.

చైతన్యం : ఇష్టా ఇష్టాలలో పడక, అభిమానం లేక ఎప్పుడూ ప్రవర్తించే జీవి అనుభవించే అనుభూతే చైతన్యం.

ఇష్టం వుంటే చైతన్యవంతంగా లేకపోతే స్తబ్ధతగా వుంటే చైతన్యాన్ని Continuous గా అనుభవించలేము. ఇష్టాఇష్టాలకు అతీతంగా ప్రవర్తిస్తున్నప్పుడు వచ్చే అనుభూతే చైతన్యము.

**5. మంచి, చెడు :**

మంచి, చెడు ధర్మ సంబంధాలు :

ధర్మం అన్నది జీవి సంఘ జీవనం చేసుకోవటం కోసం ఏర్పర్చుకున్నది. భగవంతుడు సత్యవంతుడై వున్నాడు. భగవంతుడి సత్య ప్రకారం వుంటే automatic గా ఆ తీరు ధర్మానికి taly అవుతుందేమో కానీ, ధర్మాన్ని maintain చేసుకుంటే అది సత్యప్రకారం మాత్రం వుండదు.

మంచి, చెడు మన చేత పుణ్య, పాప కర్మలను చేయిస్తూ మంచి నింపుతుంది. ఆ కర్మలే వాటి ఫలాలే మనకూ, divinity కి అడ్డు వస్తాయి.

Trace out కాకుండా work చేయటమే నిజం. అప్పుడే మనకు నిరంతరం భగవంతుడి ఆస్వాదిస్తాం. లేదంటే కర్మ ఫలాలని ఆస్వాదించడం అవుతుంది.

పుణ్యం, పాపం అనే trace ని మిగిల్చే మంచి, చెడులను maintain చేసుకోవద్దు.

భగవంతుడిని యజమానిగా స్వీకరించి, వారు చూస్తున్నారు అని గుర్తెరిగి ప్రవర్తిస్తే చాలు ఆ గుర్తే మనలను మంచి, చెడులలో కాక సత్యంలో నిలుపుతుంది.

భగవంతుడు మంచినే స్వీకరిస్తారు అని లేదు. ఆయనకు మంచి, చెడులు లేవు. అంటే భగవంతుడి దృష్టిలో ఏది మంచో, ఏది చెడో ఎవరికీ తెలీదు. మనం నిలుపుకోవాల్సినది మంచి, చెడులను కాదు, భగవంతుడిని. అంటే చేస్తున్న పనిలో సత్యాన్ని, ఆధారమైన భగవంతుడిని గ్రహిస్తే చాలు. అదే నిజం. మంచి, చెడులకు భిన్నమైన నిజం. మంచిదని భజన  చేస్తూ, గుళ్ళు కడుతూ, దానం చేస్తూ, సేవ చేస్తూ వుండిపోకూడదు కదా !

ఇలా శరణాగతిలో వుండి, యజమాని చూస్తున్నాడు అని గుర్తుతో ప్రవర్తించేవారు. ధర్మసంబంధమైన మంచి, చెడులలో ఇరుక్కోక స్వేచ్ఛని అనుభవిస్తారు.

ధర్మ సంబంధంగా వుండే జీవి మనస్సాక్షి, ఆ జీవిని దోషిగా వుంచుతుంది. ఇవాళ ఇలా చేయలేదు తప్పేమో అని జీవిని తినేస్తుంది. అలా అని ధర్మాన్ని వదిలేసి విచక్షణా రహితంగా విచ్చలవిడిగా ప్రవర్తించనూ కూడదు.

"యజమాని చూస్తున్నాడు" అన్న గుర్తే నిన్ను, "యజమాని ఎదురు చూస్తున్నారు నా కోసం" అన్న భావనే నిన్ను మంచి చెడులలో బంధీ కానీయదు. స్వేచ్ఛగా వుండనిస్తుంది. ధర్మ సంబంధమైన లెక్కలు లేకపోతే అది స్వేచ్ఛే కదా !

స్వేచ్ఛ : (ధర్మానికి) మంచి, చెడుకు బంధింపబడకుండా; అతీతంగా వుండి ; free గా ప్రవర్తిస్తూ, ఆ ప్రవర్తన సత్య ప్రకారం వుంటే ; తప్పొప్పుల చిట్టాను మోసుకోని జీవి అనుభవించేది స్వేచ్ఛేగా!

యజమాని చూస్తున్నాడు అన్న గుర్తే ప్రవర్తనలో సత్యాన్ని, అనుభూతి స్వేచ్ఛని ఇస్తుంది.

ఆయన చూస్తున్నాడు కాబట్టి ధైర్యమూ, చూస్తున్నాడనే alertness లో పనిచేస్తాం. కాబట్టి సత్యమూ కలిగి వుంటుంది జీవి.



6.నీతి - నిజాయితీ :

ఇలా వుండాలి, ఇది నీతి, నిజాయితీ అని భగవంతుడి బాహ్య లక్షణాలనే maintain చేస్తూ కాలం గడపకూడదు. ఇది నా బాధ్యత ; నేను చేయాలి ; ఇది నీతి ; అని నీతినే maintain చేయకూడదు. భగవంతుడు వుంటే అక్కడ నీతి automatic గా వుంటుంది. కానీ నీతి ఒక్కటే భగవంతుడు కాదు.

**నీతి :** నువ్వు ఎక్కడా ఇరుక్కోక ప్రయాణం చేయటమే నీతి.

**నిజాయితీ :** భగవంతుడిని కాక ఏ స్థితి గతులనూ (ఉంచుకోకూడదు) maintain చేయకూడదు అన్నదే నిజాయితీ.

నీతి, నిజాయితీలు అంటే ఏంటో తెలియక, అడ్డు పడుతున్న ఇబ్బందులను ఖండించలేకపోతోంది జీవి.

ఈ పరిస్థితి నుంచీ బయట పడాలంటే నీతి, నిజాయితీ అంటే అర్థం చేసుకోవాలి. మనకేవి ప్రాధాన్యమో తెలుసుకోవాలి. మనకు ప్రాధాన్యమైన దాని ప్రాముఖ్యతను తెలుసుకోవాలి. మనకేం కావాలో మనకు స్పష్టంగా తెలిసి, దానిని అంతే స్పష్టంగా express చేసుకోగల్గాలి.

అప్పుడు నీతి, నిజాయితీ అనుకుంటూ ఇతరమైన వాటిని maintain చేయం. అసలైన నీతి, నిజాయితీలలో ప్రవర్తిస్తాం.

దీని అర్థం నీతి, నిజాయితీలు వద్దనా కాదు.

original నీతి, నిజాయితీలు maintain చేసుకోగలం. అప్పుడు జీవి ఉల్లాసంగా వుంటుంది.

మనకు కావల్సిందే మనం పొందుతున్నప్పుడు, మనకు మేలు కలిగేవే చేస్తున్నప్పుడు జీవికి కలిగేది ఉల్లాసం.

ఉల్లాసం : మనకు మేలు చేసేదే చేసుకుంటూ అంటే original నీతి, నిజాయితీలనే మనం maintain చేసుకుంటూ వున్నప్పుడు ఎడతెగక uplift జరుగుతున్నప్పుడు జీవి ఉల్లాసంగా వుంటుంది.

duplicate నీతి నిజాయితీ బరువు లేక, తేలికగా పువ్వులాగా, తాజాగా ఉల్లాసంగా వుంటాం. మనకేది మేలు అక్కడే వుంటాం.

**7. ప్రేమ, సత్యము :**

ప్రేమ ఉండాలి భగవంతుడి పట్ల.

ఆ ప్రేమే కర్మను చేయిస్తోంది మనచేత.

ఇది భగవంతుడి కోసం, భగవంతుడిది అని మన చేత కర్మ చేయిస్తుంది ప్రేమ.

కాబట్టి ప్రేమని కూడా భగవంతుడి దాకా చేర్చే వాహనమే కానీ, ప్రేమే గమ్యం కాదని తెలుసుకోవాలి.

వాహనాన్ని కలిగి వుండాలి. భగవంతుడి దగ్గరకి వచ్చాక అవసరమైతే దానిని parking place వుంచనూ గల్గాలి. భగవంతుడిని ప్రేమిస్తున్నామన్న ప్రేమో, భగవంతుడి చేత ప్రేమించబడుతున్నాం అన్న ప్రేమో, జీవికి ఆధారం కాకూడదు. భగవంతుడే ఆధారం కావాలి.

భగవంతుడిని చూడకపోతే, మాట్లాడకపోతే, feel కాకపోతే ఉండలేం అన్నది correct కానీ ఆయనని చూస్తూ, మాట్లాడుతూ, feel అవుతూ ఉండిపోకూడదు. ఆయనలాగా అవటానికి ఆయనని adopt చేసుకుంటూ వుండాలి. feel అవ్వాలి. adopt చేసుకోవాలి.

feel అవ్వాలి. adopt చేసుకోవాలి.

feel అవ్వాలి. adopt చేసుకోవాలి.

feel అవ్వాలి. adopt చేసుకోవాలి.

ఇలా repeated గా జరగాలి.

అప్పుడే స్వస్వరూపంలో నిలుస్తాం.

**స్వస్వరూపంలో నిలిచినా, అంతా నాలోనే అని తెలిసినా, అంతటా నేనే అని తెలియబడ్డాక కూడా భగవంతుడా అని ఆశ్రయించి వుంటే అది ప్రేమ.**

స్వస్వరూపంలోకి వచ్చాక అంతా నేనే లే అని ప్రవర్తించుకుపోయే అవకాశం వుంది. భగవంతుడిని మరిచి మనగల్గుతుండవచ్చు. భగవంతుడిలాగా వుండవచ్చు.



కానీ అంత తెలిసాక, పొందాక కూడా ఇంకా భగవంతుడా అని అంటూ, ఆయననే భావిస్తూ, గుర్తిస్తూ, ఎరుగుతూ, అది నేనే అని స్పృహ కలిగి ఆ "నేను" ను "నేను" లాగా కాక సాక్షిగా వుంటూ ఆయనలాగా ఆనందించడమే నిజ ప్రేమ.

ఆ ప్రేమని వదులుకోకూడదు. ఆ ప్రేమ అడ్డురాదు. పైపెచ్చు ఆస్వాదనని ఇస్తుంది.

ఆ ప్రేమ చేసే భావనకి permission వుంది. అది పరిశుద్ధ భావన. ఆ భావన ఆస్వాదనను ఇస్తుంది. తన ప్రేమ తనపైన reflect అయి రమింపును కలుగజేస్తుంది. ప్రేమని స్వస్వరూపం దగ్గర నిల్పాలి. అప్పటి దాకా ప్రేమ వాహనమే కానీ గమ్యం కాదు.

**సమస్తాన్ని ధరించి, సమస్తంలో వుండి కూడా "నేను" అని ప్రవర్తించక భగవంతుడు వున్నాడు. అన్న భావంతో, "నేను" కు సాక్షిగా వుంచగల్గితే అది నిజ ప్రేమ.**

ఈ నిజ ప్రేమ వల్ల జీవికి రసమయం అయి వినోదం కలుగుతుంది. నిజ ప్రేమ వల్ల జీవి తన "నేను" కు తనే సాక్షిగా వుంటూ, తన "నేను" నే భగవంతుడిగా అభివర్ణిస్తూ రమిస్తూ వుంటుంది. ఆ రమింపులో కలిగేది వినోదమే కదా !

వినోదం : స్వస్వరూపానికి సాక్షి అయిన జీవి తనలో తను రమిస్తున్నప్పుడు కలిగిన అనుభూతే వినోదం.

**సత్యము:**

స్వస్వరూపంలో నిలవాలి అన్నది సత్యమే. స్వస్వరూపంలో నిలిచాక అది నేనే కదా అని ప్రవర్తించేస్తే, ఆ సత్యమే అడ్డు అయినట్లు కదా! మన అర్హత కూడా చాలక సత్యం అడ్డువేయవచ్చు. స్వస్వరూపానికి సాక్షిగా నిలవాలి అన్నది సత్యమే. సాక్షిగా ఉండిపోతే ఆస్వాదన కొంచెం కొరవడచ్చు. అలా మరోసారి అడ్డువస్తుంది సత్యం.

కాబట్టి సత్యానికి కాక భగవంతుడికే preference ఇస్తూ, స్వస్వరూపానికి సాక్షిగా ఉంటూ, భగవంతుడా అని తిరిగి అనగల్గితే, ప్రేమ నిలుపుకోగల్గితే మంచిది.

ఆ ప్రేమే సాక్షిగా ఉన్న జీవి దగ్గర విశ్వాసాన్ని, భావాన్ని ప్రేమనీ నిలిపి ఆనందింప చేస్తుంది.

అప్పుడు సాక్షి అయిన జీవి వైభవంగా ఉంటుంది.

**అఖండ వైభవం:**
సత్యం కూడా అడ్డు పడక, నిరంతరం భగవంతుడిని ఆస్వాదిస్తూ, ప్రేమను కలిగి ఉంటే ఆ వైభవం చెప్పలేం. అదే అఖండ వైభవం.

సత్యాన్ని follow అయితే exemption రాదు. భగవంతుడిని follow అయితే ఆయన కనికరించి ఇంకా ఎలా ఆస్వాదించాలో తెలియచేస్తారు. సాక్షి దగ్గర కూడా విశ్వాసం, భావం, ప్రేమ పడి సేవలు చేసే exemption ఇస్తారు.

ఇలా ప్రతీది ఎలా అడ్డు పడుతుందో, ఎలా తొలగించుకోవాలో గిరిధర్ వాణి చెప్పింది. ఇది గిరిధర్ వాణి కృప. ఈ కృపను ఆస్వాదన అనే నీ ఖజానాను ఇలా సరిగ్గా వినియోగిస్తే జీవికి

ఇంద్రియాలు------- సంతోషాన్ని
అంతఃకరణ---------- ఆనందాన్ని
16 కళలు------- ఆహ్లాదాన్ని, ఉత్సాహాన్ని
ఇష్టా ఇష్టాలు-------చైతన్యాన్ని
మంచి – చెడు ------- స్వేచ్ఛని
నీతి నిజాయితీ -------- ఉల్లాసాన్ని
ప్రేమ ---------- వినోదాన్ని
సత్యం ------- అఖండ వైభవాన్ని అందిస్తాయి.

అంటే భగవంతుడిని

సంతోషంగా, ఆనందంగా, ఆహ్లాదంగా, ఉల్లాసంగా, వినోదంగా, అఖండ వైభవంగా ఆస్వాదిస్తాము.

ఆస్వాదిస్తూ తిరిగి సాక్షిగా 'నేను నేనుగా' అన్న స్థితిలో నిలబడి వుంటూ



అదే ఫైనల్.

ఏ స్టేషన్‌లో దిగినా సంతోషిగానో, ఆనందరూపులుగానో ఏదో ఒకటి అవుతాము. అది నిజమే అయినా ఫైనల్ కాదు కదా !

ఫైనల్ సగని కూడా ఎలా ధరించాలో, ధరించిన దానిని ఎలా నిలుపుకోవాలో చెప్పటం భగవంతుడి కృపే. మనకి మన అర్హతలు బట్టీ కాక, నిరాధారంగా ఈ కృపను వర్షిస్తారు.

అంటే ఇందులో ఏ స్టేషన్‌లో మనం వున్నాము, మనకి ఇది చెప్పొచ్చా చెప్తే మిస్యూజ్ చేస్తుందా అన్న ఏ ఆలోచనని ఆధారం చేసుకోక నిరాధారంగా కృపను వర్షించిన గిరిధర్ వాణికి జై !

సంతోషాధారా జై !
ఆనందాధార జై !
ఆహ్లాద జనకా జై !
ఉత్సాహవంతా జై !
చైతన్య వంతా జై !
స్వేచ్ఛ ప్రదాతా జై !
ఉల్లాసుదా జై !
వినోద ప్రదాతా జై !
అఖండ వైభవానందా జై !
సర్వ సాక్షీ జై !
అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్ వాణీ జై

నా సమస్తానికి ప్రభువు అయిన అఖండ పరిపూర్ణ పరబ్రహ్మ గిరిధర్‌వాణీజై

– గిరిధర్ వాణి